# ఓ శ్మశానం కథ

ఎ. ఎమ్. అయోధ్యారెడ్డి



“బొయ్”మని రొద పెట్టుకుంటూ వచ్చిన బస్సు ఆగింది. చేతిలో చిన్న సూట్‌కేస్‌తో బస్‌లోంచి దిగాడు రవీంద్ర. అతడు దిగీ దిగగానే బడబడ మంటూ ముందుకు సాగి చీకట్లో కలిసి పోయింది బస్సు.

అప్పుడు సమయం దాదాపు రాత్రి పదకొండు గంటలయింది. శీతాకాలం మధ్య రోజులేమో. . .చలి ఎముకలు కొరికేస్తూంది.

చెవులకున్న మఫ్లర్‌ని ఇంకొంచెం గట్టిగా బిగించుకొంటూ చుట్టూ పరిశీలనగా చూశాడు రవీంద్ర.

అదో చిన్న బస్‌స్టాప్. మట్టిరోడ్డు కానుకొని ఒక చిన్న గుడిసె మినహా అక్కడ ఇంకేం లేవు. ఆ గుడిసె రాఘవయ్య తాతది. మరో మాటలో చెప్పాలంటే అదో చిన్న హోటల్ లాంటిది. వచ్చే పోయే జనానికి టీ తయారు చేసి ఇస్తుంటాడు తాత.

ప్రస్తుతం ఆ గుడిసె తలుపులు మూసేసి ఉన్నాయి. రాఘవయ్య తాత లోపల నిద్ర పోతున్నాడు కాబోలు.

దూరంగా గ్రామం మిణుకు మిణుకు మంటూంది. అది చాలా చిన్న గ్రామం. స్టాపు నుంచి దాదాపు మూడు మైళ్ళ పై చిలుకే ఉంటుంది. మెయిన్ రోడ్డును కలుస్తూ ఆ వూరు వెళ్ళేందుకు కొద్దిపాటి వెడల్పుగల మట్టి రోడ్డొకటి ఉంది.

చుట్టూ ఎక్కడా మనిషన్నవాడి జాడే లేదు. జేబులోంచి సిగరెట్ ఒకటి తీసి వెలిగించి సూట్‌కేస్ ఎడం చేతిలో పట్టుకొని, కూనిరాగాలు తీస్తూ హుషారుగా మట్టి రోడ్డు మీద నడవసాగాడు రవీంద్ర.

U-C-77(R) TEL

# జలుబు పట్టిందా?
# నీరసం!
# అసౌకర్యం!
# బాధ!



**కోల్డారిన్‌లో జలుబు మిమ్మల్నింక ఏమీ చెయ్యలేదు**
**జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడిన బిళ్ళ**



కోల్డారిన్. బాధ కలిగించే అన్ని భాగాలకి శీఘ్రంగా ఉపశాంతిని యిస్తుంది.
ఎందువల్లనంటే దీనిలో—

- డీకంజెస్టంట్, కారేముక్కునూ, సైనస్ వలన కలిగే బాధనూ నివారిస్తుంది.
- ఏస్ప్రిన్ నొప్పులను నివారిస్తుంది.
- కెఫీన్. ఉపశాంతిని కలిగిస్తుంది.
- విటమిన్ సి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

జలుబు లక్షణాలు కనిపించగానే, కోల్డారిన్ బిళ్ళ ఒకటి తీసుకోండి, వీలైనంత వరకూ భోజనం చేసిన తర్వాత.

# కోల్డారిన్

Boots

విటమిన్ 'సి'తో



హైదరాబాద్‌లోని ఒక కాలేజిలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు రవీంద్ర. ఈ మధ్యనే పెళ్ళయింది. ఎర్రగా పొడుగ్గా.. అందంగా ఉంటాడు. పాతిక పైనే ఉంటుంది వయస్సు.

అతని పెళ్ళి జరిగిన మూడు నెలల తర్వాత ఆ రోజే ప్రథమంగా మామగారింటికొస్తున్నాడు. దార్లో ఒక చోట బస్సు చెడిపోయిన కారణంగా.. అతనికా రాత్రివేళ నడుచుకుంటూ రావాల్సిన అవశ్యమేర్పడింది.

హిందీ సినిమా పాటలంటే.. రవీంద్రకి చాలా ఇష్టం... చిన్నగా కిశోర్ పాడిన ఒక గీతాన్ని ఆలాపిస్తూ గబ గబా నడుస్తున్నాడు.

అమావాస్య రోజులు కావటం వల్ల ప్రకృతి అంతా చిమ్మ చీకటిగా ఉంది. బాట కిరువైపులా ఉన్న చేలలోంచి ఏదో కమ్మటి వాసన వేస్తోంది.

ఉండి ఉండి చల్లని పిల్లవాయువులు రవీంద్రకి గిలిగింతలు పెడుతున్నాయి. దూరంగా అక్కడక్కడ పెద్ద పెద్ద మర్రి చెట్లు, చింత చెట్లు జుట్లు విరబోసుకున్న దయ్యాల్లా ఉన్నాయి.

రవీంద్ర నడక వేగం పెంచాడు. అప్పటికే అతను దాదాపు మైలు దూరం వచ్చేశాడు.

అక్కడ బాట రెండుగా చీలిపోయింది.

ఒకటి బళ్ళబాట. అది కొద్ది దూరంలో ఉన్న శ్మశానాన్ని చుట్టి వస్తుంది. మరొకటి పిల్ల బాట. కాలినడకన వెళ్ళేవాళ్ళు... ఇదే బాట గుండా వెళతారు. ఇది తిన్నగా శ్మశానం మధ్య నుండి గ్రామంలోకి వెళుతుంది.

ఈ బాట వెంబడి వెళితే తొందరగా గ్రామం చేరుకోవచ్చు.

వూరు చరిత్రనంతా కడుపులో దాచుకున్న శ్మశానం నిశ్శబ్దంగా నిట్టూరుస్తోంది.

చుట్టూరా కీచురాళ్ళ శబ్దం ఆగకుండా వినిపిస్తోంది. దూరంగా నక్క ఒకటి ఉండి ఉండి అరుస్తోంది.

ఉన్నట్టుండి ఈదురుగాలి ప్రారంభమైంది. దూరంగా గ్రామంలోంచి కుక్కల ఏడుపు లీలగా వినిపిస్తోంది.

ఆ వాతావరణం రవీంద్ర హృదయంలో చిన్నగా భయం పుట్టించింది. ఎంత సర్దుకున్నా అతని గుండె రెట్టింపు వేగంతో కొట్టుకోసాగింది. కాలేజి రోజుల్లో తను చదివిన డిటెక్టివ్ నావల్స్ లోని, ఆ వాతావరణానికి సంబంధించిన సంఘటనలన్నీ ఒకటొకటిగా మనసు తెరమీద ఫోకస్ కావటం మొదలెట్టాయి.

ఎదురుగా శ్మశానం మొదట్లో ఉన్న పెద్ద మర్రిచెట్టు రాక్షసి లాగా తలూపుతోంది. లెక్కలేనన్ని వూడలు ఉరి తీయబడ్డ శవాల్లా క్రిందకు వ్రేళ్ళాడుతున్నాయి.

ఉన్నట్టుండి చెట్టుమీద గుడ్లగూబ ఒకటి వికృతంగా అరిచింది.

రవీంద్ర నడకలో వేగం తగ్గిపోయింది.

శరీరం చిన్నగా కంపించటం మొదలెట్టింది.

చాలాసేపు అలాగే ఉన్న చోటునే నిల్చుండిపోయాడు. కష్టం మీద చెదిరి పోయిన ధైర్యాన్ని

కూడగట్టుకొని శ్మశానంలో అడుగు పెట్టాడు.

శ్మశానం చుట్టూరా అక్కడక్కడ సమాధుల తాలూకు శిథిలమైన రాళ్ళు తెల్లగా అగుపిస్తున్నాయి. దారికి పక్కనే దగ్గర్లో ఒక చితి చిన్నగా మండుతూంది.

అటుకేసి చూడకుండా. . . భయంతో తల పక్కకి తిప్పుకొని చిన్నగా నడవసాగాడు రవీంద్ర.

'అసలు తా నీ రాత్రివేళ రాకుండా ఉండాల్సింది. ఆ రోడ్డు పక్కని గుడిసెలో హాయిగా ఈ రాత్రి గడిపేస్తే పోయేది. అనవసరంగా బయల్దేరివచ్చాడు. అసలే కొత్త తో. . ! మధ్యలో ఈ శ్మశానం... ఒకటి. . .'

అతని అంతరాత్మ చిన్నగా గొణిగింది.

'అయినా ఛ. ఛ. . . ! తా నింతగా భయపడ్డ మేమిటి?... అర్థం లేకుండా . . ? శ్మశానం ఉన్నంత మాత్రాన ఏమైంది. . .? అదిగో—ఎదురుగా గ్రామం కూడా చేరువైంది. ఈ శ్మశానం దాటి కొద్దిగా వెళితే ఊళ్ళో ప్రవేశించ వచ్చు. .'

తనకి తాను ధైర్యం చెప్పుకొని గబగబా అడుగులు వేయసాగాడు.

ఎంత ధైర్యం చెప్పుకున్నా అతని గుండెల్లో రైళ్ళు పరిగెడుతూనే ఉన్నాయి.

'భయం పోవాలంటే మనసును వేరే విషయాల మైకి మళ్ళించాలి.'

ఎప్పుడో, ఎక్కడో చదివిన మాట గుర్తొచ్చింది రవీంద్రకు.

పోనీ గట్టిగా ఒక పాట పాడితే. . .??

గొంతెత్తి మహమ్మద్ రఫీ పాట అందుకున్నాడు —

'క్యా హువా...తేరా వాదా. . . ఓ కసమ్. . .వో ఇరాదా. . .'

ఎంతగా బిగపట్టి పాడినా గొంతుక తడబడుతూంది. అయినాసరే, క్రిందకు నేల చూపులు చూస్తూ పాట పూర్తిగా పాడేశాడు రవీంద్ర.

ఇంతలోగా అతను శ్మశానం చివరి కొచ్చాడు.

'హమ్మయ్య. . . ! శ్మశానం దాటేస్తున్నా. హాయ్, దాటేశా. . .' రవీంద్ర శ్మశానం దాటి హుషారుగా రెండడుగులు వేశాడు. అంతలో — అతని భుజం మీద వెనక నుంచి ఎవరిదో చెయ్యి పడింది. అదిరిపడి వెనుదిరిగి చూశాడు రవీంద్ర.

"హలో, మిస్టర్ రవీంద్రా. . . ! హౌ ఆర్ యూ. . .? నన్ను గుర్తు పట్టారా ? నాపేరు శేఖర్."

ఎదురుగా నిలబడున్న వ్యక్తి నవ్వుతూ అన్నాడు.

"ఎవరు మీరు. . .?" అకస్మాత్తుగా కనబడిన ఆ మనిషికేసి ఆశ్చర్యంగా చూస్తూ తడబడే గొంతుతో ప్రశ్నించాడు.

"అబ్బే...! అప్పుడే మర్చిపోయారే...? ఈ వూరే మాది. మీ మామగారి ఇంటి పక్కనే మా ఇల్లు. . ."

అప్పటికీ గుర్తురాలేదు రవీంద్రకు అతనెవరో.

"ఊహూఁ. . నేను గుర్తించలేక పోతున్నాను." తల అడ్డంగా వూపుతూ ... ఒకింత భయంగా అన్నాడు.

"ఓ, అయామ్ సారీ, మిస్టర్ రవీంద్రా పెళ్ళి కొడుకువు కదూ నువ్వప్పుడు.? చూసినా గుర్తుండే అవకాశాలు తక్కువేలే. పోనీ, ఇది గుర్తుందా? మూడు నెల్ల క్రితం నీ పెళ్ళి జరిగే సమయంలో... ఇంటి పక్కని ఒక యువకుడు విషం త్రాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంగతి?"

రవీంద్రకు అకస్మాత్తుగా గుర్తొచ్చింది— అవును. . తన పెళ్ళి జరిగేటప్పుడు ఎవరో విషం త్రాగాలనీ, అతన్ని హడావిడిగా పెళ్ళివారి జీపులోనే పట్నం తీసుకు పోయాలనీ. తన కెవరో చెప్పి నట్లు గుర్తు.

"ఆ! ఇప్పుడు గుర్తొచ్చింది. కాని, ఆ విషం మింగినతను బ్రతికి బయట పడ్డాడని కూడా విన్నాను. . ఆ సాయంత్రం..."

"అవును, అతను బ్రతికాడు. అతని పేరే శేఖర్. అంటే నేనే ఆ శేఖర్ని. . . " కొంచెం కటువుగా అన్నాడు ఎదుటి వ్యక్తి.

"మిస్టర్ రవీంద్రా. . ! మనిద్దరి మధ్యా బంధుత్వముంది. ఈ సంగతి నీకు తెలుసా. . ?"

నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ ప్రశ్నించాడు శేఖర్.


రవీంద్ర అర్థం కానట్లు అతనికేసి చూశాడు.

"అవును. . ! ఇప్పుడు మనం బ్రదర్స్ అవుతాం కాళ్ళు కడిగి నీకు తన కూతుర్ని కట్ట బెట్టిన రాఘవయ్యగారు నాకు మేనమామ అవుతాడు. నీ భార్య పార్వతి. నా మేన మరదలు. . . "

"ఓహో..అట్లాగా. . ? వెరీ గ్లాడ్ టు సీ యూ." సంతోషంగా అంటూ శేఖర్ భుజం మీద చెయ్యి వేసి చటుక్కున వెనక్కి లాక్కున్నాడు రవీంద్ర.

'మై గాడ్. . ! ఏమిటిది. . ? శేఖర్ దేహం ఇంత చల్లగా మంచు ముద్దలా ఉందేమిటి..?' ఆశ్చర్య పోయాడు.

"నాకూ సంతోషంగానే ఉంది బ్రదర్...దాదాపు మూడు నెలలుగా నీకోసం నిరీక్షిస్తూ. . ఈ




"ఓహో. ..! శేఖర్ మీరే నన్న మాట... !" రవీంద్ర అతనికేసి పరిశీలనగా చూస్తూ ప్రశ్నించాడు— "ఇంత రాత్రి వేళ ఎక్కణ్ణుంచి వస్తున్నారు. . . ??"

శేఖర్ పకపక నవ్వాడు. ఆ నవ్వెందుకో కర్కశంగా హృదయం జలదరించేలా వినిపించింది రవీంద్రకు.

'అబ్బా. . ! ఎంత భయానకంగా ఉందా నవ్వు..? అసలు మనిషి నవ్వినట్లుగా లేనే లేదు. ఏ దయ్యమో. . రాక్షసుడో నవ్వినట్లుగా ఉంది. ఒకవేళ ఈ శేఖర్ దయ్యమేమో. . ? అవును మరి. . ఇంత రాత్రివేళ అతని కీ శ్మశానంలో ఏం పని . . ? ?

భయంతో మెల్లగా తల కొంచెం ఎత్తి శేఖర్ ముఖంవేపూ, కాళ్ళ వేపూ పరిశీలనగా చూశాడు.

శేఖర్ మామూలుగా ఉన్నాడు. అతను మనిషే సందేహం లేదు. రవీంద్ర నవ్వుకున్నాడు తన ఆలోచనల తీరుకి.

రోజు నిన్ను కలుసుకున్నందుకు—" రేకు డబ్బాలో గులక రాళ్ళు వేసి ఆడించినట్లుగా గంగలా నవ్వుతూ అన్నాడు శేఖర్.

"రెండు నెలలుగా నాకోసం ఎదురు చూస్తున్నావా. . ? ఎందుకు శేఖర్. . . ?"

"ఎందుకా. . ?" ఉరుము ఉరిమినట్లుగా వికటంగా నవ్వాడు శేఖర్— "కసి. . ! నీమీద నా కసి తీర్చుకోవాలి అందుకు"

అతని కళ్ళల్లో అకస్మాత్తుగా క్రౌర్యం ప్రవేశించింది. కళ్ళు చీకట్లో సైతం మిణుగురు పురుగుల్లా మెరుస్తున్నాయ్. ఉద్రేకంతో చెప్పుకుపోయాడు.

"డబ్బూ, ఉద్యోగమూ ఉంది కదాని ఆ ముసలాడు పార్వతిని నీకు ఇచ్చి కట్ట బెట్టాడు కదూ..? ఎంతో కాలంగా నా గుండెలో ప్రతిష్టించుకొని

( తరువాయి 43 పేజీలో )

( 39 పేజీ తరువాయి)

ప్రేమిస్తూ వచ్చిన నా పార్వతిని నన్ను కాదని నా కళ్ళముందే నీకు ధార పోశాడు.

ఆ ముసలాణ్ణి ఎంతగానో బ్రతిమిలాడాను నాకు అన్యాయం చెయ్యొద్దని. విన్పించుకోలేదు. చివరికి పార్వతి కూడా నన్ను నిర్దాక్షిణ్యంగా తిరస్కరించింది. అందుకే పగబట్టాను. . . "

ఉద్వేగంతో చెప్పుకు పోతున్న శేఖర్‌ని మధ్యలోనే ఆపి ప్రశ్నించాడు రవీంద్ర— "పార్వతిని నువ్వు ప్రేమించావా.. . ?"

"ప్రేమించడం కాదు, ప్రాణంతో సమానంగా ఆరాధించాను. కాని ఎర్రగా బుర్రగా ఉన్న నిన్ను చూసుకొని నా ప్రేమను గడ్డి పరకలా తీసి పారేసింది. చివరి క్షణం వరకూ ఎంతో ఆశతో ఉన్న నేను మీ పెళ్ళి జరుగుతుంటే.. భరించలేక పోయాను. ఆత్మహత్యకు పాల్పడ్డాను. ఫలించలేదు. నేను పొందిన ఈ యాతన ఫలితంగానే, ఆ కృతఘ్నురాలు పార్వతి మీద కక్ష సాధించాలను కొన్నాను. చివరికి సాధించాను కూడా—"

"సాధించావా. . ? ఎలా. . "

"ఎలాగో చెప్పాలా. . ?" వెకిలిగా నవ్వుతూ చూశాడు శేఖర్.

"పార్వతిని చెడగొట్టాను."

"చెడగొట్టావా. . ? అంటే. . ?"

"అర్థం కాలేదూ. . ? పాపం. . పెళ్ళి కాగానే వెళ్ళి పోయావు కదూ. . . శోభనమైనా జరువుకోకుండా ? ? నీకు బదులుగా పార్వతితో నేను జరిపాను శోభనం. ఇప్పుడు అర్థమైందా. . ?" —వికటాట్టహాసం చేశాడు.

రవీంద్ర ముఖం ఎర్రబడింది. కోపంతో అరిచాడు—"బాస్టర్డ్. . ! కీప్ యువర్ టంగ్. పార్వతిని గూర్చి ఇంకొక్క మాట అసభ్యంగా మాట్లాడావంటే. . . "

"పిచ్చిగా అరవక. . ! ఒక్కమాట కాదు వంద అంటాను. అప్పుడు నా నీ పెళ్ళాన్ని నేను అనుభవించాను. నన్ను కాదన్నందుకు దాని కదే శిక్ష. ఇంక మిగిలింది నువ్వు . నీ రక్తం చవి చూద్దామనే నే నిన్ని రోజులూ ఎదురు చూశాను. ఇప్పటికి దొరికావు. నిన్ను చంపి నా కక్ష తీర్చుకొంటాను' భూతంలాగా వదుస్తూ రవీంద్ర మీద కొచ్చాడు శేఖర్.

"రేయ్. . నువు గనుక మధ్యలో రాకపోతే పార్వతి నాకే దక్కేదిరా. నా జీవన సహచారి అవుతుందనుకొన్న పార్వతిని గద్దలాగా తన్నుకు పోయావు. నన్ను తృణీకరించినందుకు దానికి తగిన ప్రాయశ్చిత్తం చేశానులే. ఆ ముసలి పీనుగు రాఘవయ్యగాడిని బ్రతికున్న శవంగా మార్చేశాను. చెడిపోయిన కూతుర్ని చూసుకొని రోజూ ఏడుస్తున్నాడు. ఇంక మిగిలింది నువ్వొక్కడివే నీ శవాన్ని కూడా వాడి ముందుంచితే గాని నా పగ చల్లారదు—"

శేఖర్ రవుద్రాకారానికి భయంతో నీరుకారి పోయాడు రవీంద్ర. అతని చేతిలోని సూట్‌కేసు పట్టుదప్పి క్రింద పడిపోయింది.

"శేఖర్. . ! ప్లీజ్. . నన్ను చంపొద్దు. . " హీన స్వరంతో అంటూ వెనకడుగు వేశాడు.

"చంపుతాను. . చంపి తీరతాను. ప్రేమించిన హృదయం. . ఒక్క త్యాగమే చేయదురా ! అవసరమైతే బలి కూడా కోరుతుంది. ఆ విషయం ఇప్పుడా తండ్రీ కూతుళ్ళకు నిరూపిస్తాను. ఈ రోజుతో నీ జీవితం పరిసమాప్తం కాచుకో. ."— హఠాత్తుగా ముందుకొచ్చి రవీంద్ర గొంతు పట్టుకున్నాడు శేఖర్.

ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యాడు రవీంద్ర. శేఖర్—కసిగా, తన ఒంట్లోని శక్తినంతా కేంద్రీకరించి అతని గొంతు నొక్కుతున్నాడు.

తానిక బ్రతకటం అసంభవంగా భావించాడు రవీంద్ర. అతి కష్టం మీద. . . శరీరంలోని శక్తినంతా కూడదీసి. . , గింజుకొని. . శేఖర్ చేతుల్లోంచి బయటపడి ముందుకు పరుగెత్తాడు— అంతే—

హఠాత్తుగా అతని తల అదిరిపోయింది. బంతిలా వెళ్ళి దూరంగా పడ్డాడు. ఏం జరిగిందో తెలియకుండా వికటంగా నవ్వుతున్న శేఖర్ కంఠధ్వని మాత్రం లీలగా వినిపించింది.

ఆంతే ఆ తర్వాత ఏం జరిగిందీ అతనికి తెలియదు.

● ■ ■

బరువుగా కళ్ళు తెరిచిన రవీంద్ర ఆశ్చర్యపోయాడు. "ఏమిటీ.. ! నే.. నేనింకా బ్రతికే ఉన్నానా..? హీన స్వరంతో అంటూ చుట్టూ పరికించి చూశాడు.

అతని కెదురుగా మామగారైన రాఘవయ్య, అత్తగారు, భార్య, పార్వతి. . . నౌకర్లు... వూరిలోని కొందరు పెద్ద మనుషులు. . అంతా నిలబడి ఆత్రతగా చూస్తున్నారు.



సుందరశిల్పం

— కె. సుబ్రహ్మణ్యరావు (శ్రీకాకుళం)

"బాబూ. , రవీంద్రా. . "! — ఆప్యాయంగా పిలిచాడు రాఘవయ్య అతని ముఖం మీదుగా వంగి చూస్తూ.

"ఎవరూ. . మామయ్యా. . ! ఇదేమిటి...? నే నిక్కడెందుకున్నాను?" విచిత్రంగా పరిసరాలు పరికిస్తూ మంచంలో లేచి కూర్చున్నాడు. తలంతా భారంగా మొద్దుబారి ఉన్న ట్లనిపించింది. తడిమి చూసుకున్నాడు.

"ఈ కట్టేమిటి. .తలకు. . ?" — ఆశ్చర్యంతో ప్రశ్నించాడు.

ఆ మాటకు అక్కడున్న వాళ్ళంతా—అయోమయంతో ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. అల్లునికి మతిగాని భ్రమించిందేమోనని కంగారు పడ్డాడు రాఘవయ్య.

"అదేమిటి బాబూ. . !శ్మశానంలో నీ తలకు దెబ్బ తగిలి పడిపోవడం నీకు గుర్తు లేదూ..?."

"శ్మశానంలోనా. . ?" రవీంద్ర మస్తిష్కంలో జ్ఞాపకాల తెరలు గబగబా మారిపోయాయి.

రాత్రి తను శ్మశానంగుండా రావటం, రావడం అక్కడ తనకు శేఖర్ కనిపించి, పార్వతిని నాకు కాకుండా చేశావంటూ తన్ను చంపబోవటం. . అంతా గుర్తుకొచ్చింది అతనికి.

"అంటే—నేను శ్మశానంలో చచ్చిపోయాను. మరి ఇక్కడికి ఎలా వచ్చాను మామయ్యా. . !"

అమాయకంగా ప్రశ్నించిన అల్లునివైపు విచిత్రంగా చూస్తూ బాధ్ద కంఠంతో అన్నాడు రాఘవయ్య—"ఏమిటి బాబూ. . అర్థం లేకుండా మాట్లాడతావు? నువ్వు శ్మశానంలో పడిపోవడం ఏమిటి. . ? చీకట్లో నడుస్తున్నావేమో. . కాలు ఏ రాయికో తగిలి స్మృతి కోల్పోయావు. ఇంతకీ అంత రాత్రివేళ ఎందుకొచ్చావు నాయనా. . !"

"వూరికే దెబ్బ తగిలి పడిపోయానా. . ?" తెల్లబోయాడు రవీంద్ర—"మరి. . మరి. . ఆ శేఖర్‌గాడు చంపలేదూ. . ? రాస్కెల్. . వాడి అంతు చూస్తాను—" ఉద్రేకంతో లేచబోయాడు.

"శేఖరా. . ? అతనెవరు బాబూ. . !"

"ఆ రోజు నా పెళ్ళి సమయంలో ఆత్మహత్యకి ప్రయత్నించాడే. . అతడు మీ పేటవాడు—"

రవీంద్ర చెప్పిన మాటకు ఆశ్చర్యంగా నోళ్ళు తెరిచారందరూ.


"శేఖర్ నిన్ను చంపడానికి ప్రయత్నించాడా..? చిత్రంగా ఉందే. . ! వాడెప్పుడో చచ్చిపోయాడే?"

"ఏమిటి... శేఖర్ చచ్చిపోయాడా...? ఆ రోజు విషం తాగిన తర్వాత హాస్పిటల్లో అతను బ్రతికాడని విన్నాను—"

"అప్పుడు బ్రతికాడు, నిజమే. ఆ తర్వాత మళ్ళీ ఆత్మహత్య చేసుకున్నాడు. తనెవరి నైనా ఇంట్లోనే ఎవరూ లేనప్పుడు. . .ఉరిపోసుకుని చచ్చిపోయాడు."

మామగారు చెబుతున్న మాటకే రవీంద్ర మస్తిష్కం మొద్దుబారి పోయింది.

అంటే— శేఖర్ రెండేళ్ళ క్రితమే చచ్చిపోయాడన్నమాట. మరి రాత్రి తనకి శ్మశానంలో కనిపించిందెవరు శేఖర్ కాదా ? వూహూ. . . తను స్పష్టంగా గుర్తించాడు.. అతను శేఖరే. . . అలాగైతే చచ్చి




పోయినవాడిలా బ్రతికొచ్చాడు...??

శేఖర్.. ఒకవేళ దెయ్యం కాదుగదా...??

మైగాడ్...! రాత్రి ఒంటరిగా ఎంతసేపు మాట్లాడింది ఒక దెయ్యంతోనా..?"

మనసంతా భయంతో కుంచించుకుపోతుంటే, భారంగా కళ్ళు మూసుకుని దిండుమీద వాలి పోయాడు రవీంద్ర.

■ ■ ■

ఆ మరునాటి రాత్రి— అలంకరించుకుని గదిలోకి వచ్చిన పార్వతిని చూడగానే అయిష్టంగా మొహం తిప్పుకున్నాడు రవీంద్ర.

-పెళ్ళినాటి మల్లెలు మాదిరిగా, అట్లాగే నిలబడిన పార్వతిని ఉద్దేశించి— "కూర్చో..." అన్నాడు చాలాసేపటికి ముక్తసరిగా.

కొంచెం బిడియంగా మంచం మీద ఒక పక్కగా కూర్చుందామె.

రవీంద్ర లేచి వెళ్ళి, కిటికీ తలుపులు తెరిచాడు. బయటి నుంచి చల్లటి గాలి దూసుకొచ్చింది లోపలకు. ఎదిగాలికి ఒక పక్క శరీరం వణికి పోతున్నా... అతను అట్లాగే బయటకు చూస్తూ నిలబడ్డాడు.

"ఒక మాట అడుగుతాను. నిజం చెబుతావా... పార్వతీ...!" కొద్దిసేపు గడిచాక మౌనాన్ని ఛేదిస్తూ ప్రశ్నించాడు.

పార్వతి కొంచెం విస్మితురాలై తలెత్తింది.

"అడగండి... ఏమిటో..." అంది చిన్నగ బొంగురు స్వరంతో.

"శేఖర్ నిన్ను ప్రేమించింది నిజమేనా?"

ఈ ప్రశ్న ఒక్క క్షణం పార్వతిని కలవరపెట్టుకు గురి చేసింది. తర్వాత తమాయించుకుని—"నిజమే" అంది తల వూపుతూ.

"మరి, అతన్ని పెళ్ళెందుకు చేసుకోలేదు..?"

"బావని నేను ప్రేమించలేదు కాబట్టి"

"పెళ్ళి చేసుకున్నాక ప్రేమించవచ్చుగా..."

"ఏమో...! నాకు తెలియదు. అతనంటే నా కిష్టం లేదు—"

"నీ కిష్టం లేదా..? లేక నీగా నాన్నగారికి భయపడి అలా చేశావా..పార్వతీ..!"

పార్వతి చురుగ్గా కళ్ళెత్తి చూసింది—

"నాన్న ప్రమేయం ఏమీ లేదిందులో. నాకే ఇష్టం లేక కాదన్నాను."

"అంతేనంటావా...?"

"అవును కాని—శేఖర్ ప్రసక్తి ఎందుకిప్పుడు?"

"అవసరం వచ్చింది గనుక ఇలా అడగటం. రాత్రి నాకు శ్మశానంలో అతను కన్పించాడు. నిన్ను ప్రేమించినట్లుగ అతను నాతో చెప్పాడు. అతని ప్రేమను అర్థం చేసుకోకుండా నువ్వు, మీ నాన్న ఎట్లా ప్రవర్తించారో చెప్పాడు. దాంతో చచ్చిపోయిన శేఖర్ మీ మీద పగ తీర్చుకున్నానని కూడా చెప్పాడు—"

పార్వతి మాట్లాడలేదు. మౌనంగా వింటూంది.

చచ్చిపోయిన శేఖర్‌బావ రాత్రి తన భర్తకు శ్మశానంలో కన్పించడం, ఈ సంగతులన్నీ చెప్పడం, పైగా తన భర్తను చంపబోవడం..."

ఇవన్నీ చెప్పలేనంత ఆశ్చర్యంలో ముంచేస్తున్నాయామెను.

కిటికీ దగ్గర్నుంచి కదిలి, పార్వతికి చేరువగా వచ్చాడు రవీంద్ర. సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు—

"శేఖర్.. ఒక భయంకరమైన నిజం చెప్పాడు. పార్వతీ..!"

"ఏమిటది..?"

"నువ్వు నువ్వు..చెడిపోయావని.." చెప్పలేక చెప్తూ తల తిప్పుకున్నాడు రవీంద్ర.

"ఏమండీ..! మీరు...మీరేం మాట్లాడుతున్నారో తెలుసా..?" కంపించి పోతూ అంది పార్వతి.

"తెలుసు. నేను నిజమే చెప్తున్నా. నిన్ను చెడగొట్టింది కూడా తనేనని చెప్పాడు శేఖర్."

పార్వతికి దుఃఖం ఎంతగా ఆపుకున్నా ఆగలేదు. ముఖానికి చేతు లడ్డం పెట్టుకుని వెక్కివెక్కి ఏడ్చింది.

"ఏడవట మెందుకు...? వూరుకో పార్వతీ.!" ఆమెకు దగ్గరగా వచ్చి అనునయంతో ఓదార్చాడు రవీంద్ర.

"శేఖర్ నీ మీద అత్యాచారం జరిపాడా..? నిజం చెప్పు పార్వతీ.."

ఏడుపు నాపుకుంటూ అవునని తల వూపింది పార్వతి.

"అంటే—శేఖర్ చెప్పింది నిజమేనన్న మాట..?"

"కాదండీ..!" ఆదుర్దాగా తలెత్తింది పార్వతి.

"కాక మరేమిటి..."

"బావ నా మీద అత్యాచారం జరిపిన మాట నిజమే కాని అతను నన్నేం చెయ్యలేదు.

ఒక రోజు రాత్రి—

అందరూ పడుకున్నాక శేఖర్‌బావ మేడపైన నా గదిలోకి వచ్చాడు. ఒంటరిగా ఉన్న నాతో—'ఇప్పటికైనా మించి పోయింది లేదు. నిన్ను పెళ్ళి చేసుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఎక్కడి కన్నా వెళ్ళిపోదాం పార్వతీ..!' అంటూ బ్రతిమాలాడాడు.

నేను ఒప్పుకోలేదు. దాంతో రెచ్చిపోయాడు బావ. బలవంతంగా లొంగదీసుకుని, నా శీలాన్ని నాశనం చేయ ప్రయత్నించాడు.

నేను బిగ్గరగా కేకలు వేశాను. నా కేకలు విని అమ్మా, నాన్నలతోపాటూ అందరూ పైకి వచ్చారు.

బావని అంతా ఏవగించుకున్నారు. పిచ్చికోపంతో నాన్న.. అతన్ని చంపేస్తానంటూ పైకి వెళితే అంతా కలిసి నాన్నను అడ్డుకున్నారు.

అవమాన భారంతో వెళ్ళిపోయిన బావ, తెల్లవారేసరికి ఉరేసుకుని చచ్చిపోయాడు.

అంతేనండీ...! అంతకన్నా మరేం జరగలేదు. నన్ను నమ్మండి." దీనంగా ఏడుస్తూ రవీంద్ర పాదాలని తాకింది పార్వతి.

రవీంద్ర మనసు కాలుతున్న అడవిలా భీభత్సంగా తయారైంది.

చచ్చి బ్రతికిన మనిషి.., అసలు మనిషో, దయ్యమో కూడా తెలియని శేఖర్ చెప్పింది నమ్మాలో లేక.. బ్రతికున్న తన భార్య పార్వతి చెప్పింది నమ్మాలో తెలియలేదతనికి.

శేఖర్ చచ్చిపోయాడన్న నిజం తెలిశాక.. అతని ఉనికిని కేవలం తన భ్రమగా తీసిపారెయ్యాలని నిశ్చయించుకున్నాడు తను!

కాని పార్వతి చెప్పింది విన్న తర్వాత—శేఖర్ ఉనికే కాకుండా, అతని మాటలు కూడా నిజమని పిస్తున్నాయి

"పార్వతిని చెడగొట్టాను—" అని చెప్పాడు శేఖర్. 'చెడగొట్టేందుకు జరిగిన ప్రయత్నం నిజమే కాని—అతను 'తననేం చెయ్యలేదు—' అంటోంది పార్వతి.

ఇద్దరిలో ఎవరి మాటలు నమ్మాలి..? ఏం చెయ్యాలిప్పుడు తను..?'

అచేతనంగా నిలబడిపోయాడు రవీంద్ర.

పార్వతి ఇంకా అతని పాదాలని చుట్టుకుని ఏడుస్తూనే ఉంది. *